క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 5న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. పోస్టల్ కాలనీ, సహకార నగర్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, విష్ణుప్రియ గార్డెన్ ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

గురుకులాల్లో సదుపాయాలు కల్పించాలి



విద్యారణ్యపురి: రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల్లాల్లో విద్యార్థుల సంక్షేమం కోసం సదుపాయాలు కల్పించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్(టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్, జనరల్ సెక్రటరీ విద్యాసాగర్, కోశాధికారి ఝాన్సీరాణి కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కను గురువారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

సతీష్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: వరంగల్‌లోని జానపద గిరిజన విజ్ఞానపీఠం టెక్నికల్ అసిస్టెంట్ గంపా సతీష్‌కు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. 'వరంగల్ జిల్లా మల్లన్న జాతరలు అధ్యయనం' అనే అంశంపై విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న పర్యవేక్షణలో సతీష్ సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి సతీష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలుగు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ హనుమంతురావు తెలిపారు. జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో సతీష్ టెక్నికల్ అసిస్టెంట్‌గా 23 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

పౌష్టికాహారం పంపిణీ



ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ శాకరాసికుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ జక్కుల సుభాషిని ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు గురువారం పౌష్టికారాన్ని పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సూపర్‌వైజర్ రమాదేవి హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతులు, చిన్నారుల కోసం పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని కృష్ణవేణి టీఎస్ఎస్పీ పాఠశాల వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్లు జయబాబు, వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ చంద్రన్న, పోలీస్ రిటైర్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇనుగాల జోగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరపతి సంఘం క్యాలెండర్..



కాజీపేట: కాజీపేట మండలం సోమిడి రాధాకృష్ణుల దేవాలయ ఆవరణలో యాదవ యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో పరపతి సంఘం క్యాలెండర్‌ను సభ్యులు గురువారం ఆవిష్కరించారు. ఆలయంలో సంఘం అధ్యక్షుడు పెద్దకాసు నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాలెండర్‌ను విడుదల చేసి సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాయిత చేరాలు, బోయిని రాజ్‌కుమార్, మంతుర్తి చిన్న రవి, సకినాల కళ్యాణ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు తరలిన మాలధారులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే డీజిల్‌కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయం నుంచి అయ్యప్ప మాలధారులు శబరిమల యాత్రకు గురువారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో శివశంకర్, భాస్కర్‌రెడ్డి, గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, హరినాథ్, వెంకన్న, కృష్ణ, కార్తీక్, ప్రసాద్, హరి, రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

లూయిస్ బ్రెయిలీ ఆదర్శప్రాయుడు



బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



దేశాయిపేట: ఆదర్శ పాఠశాలలో..

విద్యారణ్యపురి: డాక్టర్ లూయి బ్రెయిలీ ఆదర్శప్రాయుడని దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ కొనియాడారు. హనుమకొండ జిల్లాలోని చింతగట్టులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతిని వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఐఈడీ కోఆర్డినేటర్ వీరస్వామి, సంఘ బాధ్యులు వాసుదేవరెడ్డి, సుధాకర్, ఉపాధ్యాయులు భాస్కర్, శరత్‌బాబు, శేషగిరి, శిరీష, అన్నపూర్ణ, అనసూయ, అర్పిత, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొత్తవాడలోని అంధుల పాఠశాలలో..

దేశాయిపేట: లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను వరంగల్ ఆటోనగర్ కొత్తవాడలోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ నలివెల కల్యాణి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా నేరెళ్ల వేణుమాధవ్ సతీమణి నేరెళ్ల శోభమ్మ, సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ అనితరెడ్డి హాజరై బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగు నింపేందుకు లాయిస్ బ్రెయిలీ 'బ్రెయిలీ లిపి' కనిపెట్టారని గుర్తుచేశారు. నేడు ఎంతోమంది అంధులు ఆ లిపి ద్వారా చదువుకుంటూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. లూయిస్ బ్రెయిలీ సేవలు అభినందనీయమని కొనియారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీనివాస్, జెరం ఫాదర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, స్మైలీ ఫౌండేషన్ సభ్యులు మణికంఠ, నేతాజీ ఫౌండేషన్ సభ్యులు రాజ్‌కుమార్, సోషల్ వర్కర్ రాజ్‌కుమార్, మల్లికాంబ మనోవికాస కేంద్రం సభ్యులు మణికంఠ, మాసన, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌తో సృజనాత్మకత పెంపు



మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

వరంగల్ చౌరస్తా: విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, అద్భుత ఆవిష్కరణలకు సైన్స్‌ఫెయిర్ వేదికగా నిలుస్తుందని అధ్యాపకులు అన్నారు. వరంగల్ యాకుబ్‌పురలోని గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో రెండో రోజు గురువారం ఇగ్నైట్ ఫెస్ట్ -2023 -24 సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్లు శ్రీనివాస్ రెడ్డి, భగీరథ్, వరంగల్, కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ డీఎస్.వెంకన్న హాజరై మాట్లాడారు. తాము చేసే ప్రతీ పనివెనుక ఎంతో సైన్స్ దాగి ఉందని వివరించారు. అనంతరం, విద్యార్థులు మాక్ పార్లమెంట్ సభ నిర్వహించారు. కార్యక్రమంలో 12 గిరిజన సంక్షేమ పాఠశాలలు, సంక్షేమ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

యువత.. వ్యసనాలకు దూరంగా ఉండాలి



మామునూరు: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మామునూరు ఎస్సై కృష్ణవేణి సూచించారు. ఏసీపీ సతీష్‌బాబు ఆదేశాల మేరకు ఖిలా వరంగల్ మండలం గాడిపెల్లి గ్రామంలో మామునూరు పోలీసులు, కళాజాత బృందం ఆధ్వర్యంలో ఆటపాటల ద్వారా పలు చట్టాలపై స్థానికులు గురువారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యానికి బానిసై యువత చిన్నతనంలో జీవితాలను పాడుచేసుకోవద్దని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం



నగదు బహుమతి, జ్ఞాపికలు అందుకున్న విద్యార్థులతో అభినవ్ భాస్కర్, హెచ్ఎం

విద్యారణ్యపురి: సర్వోదయ మిత్రమండలితో ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటామని వ్యవస్థాపక సభ్యుడు, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ భరోసా ఇచ్చారు. గతనెల 18న హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ మార్కజీ, శ్యాయంపేట, వడ్డేపెల్లిలోని సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితం, ఏరోస్పేస్ అంశాల్లో పరీక్ష నిర్వహించారు. అందులో ప్రతి పాఠశాల నుంచి మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు హనుమకొండ జిల్లాలోని శాయంపేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ సహకారంతో నగదు పురస్కారాలను అందజేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దేవమణి, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ మిత్రమండలి బాధ్యులు విజయ్‌కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తీక్, చుంచు కార్తికేయ, శివ, ఆదిత్య, బయ్యకృష్ణ, అభిలాష్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు టాలెంట్ టెస్టులు దోహదం

కాజీపేట అర్బన్: విద్యార్థుల లక్ష్య సాధనకు టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ తెలిపారు. న్యూశాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్వోదయ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం దేవమణి, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ సభ్యులు విజయ్‌కుమార్, రాజేష్, మద్దెల కార్తీక్, కార్తికేయ, శివ, ఆదిత్య, అభిలాష్, కృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా అనఘాష్టమి వ్రతం



హన్మకొండ కల్చరల్: వరంగల్ ములుగురోడ్డులోని గణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో సామూహిక అనఘాష్టమి వ్రతాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. అవధూత దత్తపీఠం ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో హోమం, విశేష పూజలు, వెయ్యి మంది భక్తులతో సామూహిక అనఘాష్టమి వ్రతం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్‌రావు, డాక్టర్ కంటం లక్ష్మీనారాయణ, డాక్టర్ వద్దిరాజు శరవాణి, చకిలం ఏకంబరం, విజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, ఓంప్రకాష్, వడిచర్ల శ్రీనివాస్, ఆలయ అర్చకుడు రాపాక గోపికృష్ణ, మేనేజర్ వెలిది రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న మంద కుమార్

హసన్‌పర్తి: మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎమ్మెస్పీ) 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్టీ నేత మంద కుమార్ మాదిగ హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం పార్టీ ఆవిర్భవిందని వివరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి రాజారపు భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆరెపల్లి పవన్, ఆకారపు రాజు, సాంబరాజు, మొగిలి, నమిండ్ల సూర్యం, మేకల రమేష్, సాంబయ్య, స్వామి, మైకెల్, కన్నయ్య పాల్గొన్నారు.

ఉత్పత్తులు, సేవల ఆవిష్కరణే స్టార్టప్ ఇండియా లక్ష్యం



వరంగల్ చౌరస్తా: ఉత్పత్తులు, సేవల అభివృద్ధి ఆవిష్కరణలు, ఉపాధి రేటు పెంచడమే స్టార్టప్ ఇండియా లక్ష్యమని ఏఐస్టార్ట్ ఆఫ్ సంవాద్ స్పీకర్ త్రినాథ్ రెడ్డి తెలిపారు. హంటర్‌రోడ్డులోని ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ కార్యాలయంలో చైర్మన్ రాయబారపు హరికృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సీపీఈ సెమినార్‌లో తొలుత జ్యోతి ప్రజలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టార్టప్ ఇండియా అనేది భారత ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ చొరవ అని గుర్తుచేశారు. 18లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల భారతీయ పౌరులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ సత్యనారాయణ, శ్రావణ్ కుమార్, దేవసాయం, మాణిక్య ప్రసాద్, తోట కరుణాకర్, రాయన్న పాల్గొన్నారు.

ఆటలపోటీల్లో రాణించిన విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న తాళ్ల మల్లేశం



శ్రీచైతన్య విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు అయాన్ నాయక్, సాయిచరణ్‌ను తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేరళ రాష్ట్రంలో జరిగిన 8వ జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ఇరువురు విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభాపాటవాలు ప్రదర్శించి రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారని వివరించారు. ఈమేరకు కోచ్ రాకేష్‌రెడ్డితో పాటు విద్యార్థులను గురువారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, యామిని తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌టోసో పోటీల్లో 'శ్రీచైతన్య' ప్రతిభ

కాజీపేట: జాతీయ స్థాయి ఇన్‌టోసో పోటీల్లో కాజీపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయుడు బండారి కిరణ్ కుమార్ తెలిపారు. లెవల్ -2 పోటీలకు 215 మంది విద్యార్థులు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా వారిని గురువారం అభినందించారు. పాఠశాల డీన్ రమేస్, నీలిమా, నీలోఫర్ ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ సంతోష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయానికి రథం బహూకరణ



ఖిలా వరంగల్: సిద్ధిబుద్ధి సమేత విజయ గణపతి దేవాలయానికి వరంగల్ శివనగర్‌కు చెందిన అయ్యప్ప భక్తుడు బత్తిని సతీష్‌కుమార్ గౌడ్ గురువారం రథాన్ని బహూకరించారు. తన తండ్రి బత్తిని సాంబయ్యగౌడ్ స్మారకార్థం రూ.3లక్షల వ్యయంతో తయారు చేయించిన స్వామివారి రథాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆలయ పూజారులకు సతీష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఆలయ పూజారి శ్రీరామశర్మ, శంకరాచారి, బత్తుల సత్యం పాల్గొన్నారు.

పేదలు, అనాథలకు దుప్పట్ల పంపిణీ



హన్మకొండ: దుప్పట్లు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ రమేష్‌బాబు దంపతులు



వరంగల్: దుప్పట్లు అందజేస్తున్న జేడీఎం, డీడీఎం, సంఘం సభ్యులు

హన్మకొండ: బత్తుల రాహుల్‌బాబు (బిందాస్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 4వ డివిజన్ పరిధిలోని జ్యోతిబసునగర్ కాలనీ, యాదవనగర్ పెట్రోల్ పంపు ఎదురుకాలనీలో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మర్ బత్తుల రమేష్‌బాబు మాట్లాడుతూ తన కొడుకు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ బత్తుల సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో జీ.రమేష్, మహేందర్, మహేష్, గోరంట్ల రాజు, కే.శ్రీనివాస్, డీ.నరేందర్, మల్లేష్, సురేష్, ఓంకార్, రజిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ

వరంగల్: తెలంగాణ పాడుపు మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం సేవలు అభినందనీయమని జేడీఎం మల్లేషం, డీడీఎం రాజు నాయక్ కొనియాడారు. సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపంలోని జిల్లా మార్కెటింగ్ కార్యాలయం ఎదురుగా వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చాలి

హన్మకొండ: ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గ్యారంటీ ద్వారా పేదల సొంతింటి కలను నిజం చేయాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ మేరకు హనుమకొండ సుబేదారిలో లేఖను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావించిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టించి పేదలకు అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత నాలుగు బడ్జెట్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పథకానికి రూ.50వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయలేదని, 2023 – 2024 బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క రూపాయి విదిల్చలేదని దుయ్యబట్టారు. దీంతో పేదల సొంతింటి కల నెరవేరలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కాశిబుగ్గ: దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు



ఖిలా వరంగల్: దరఖాస్తు అందజేస్తున్న నాయకులు

కాశిబుగ్గ: రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ అన్నారు. ప్రతాప్‌నగర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లోని ప్రజాపాలన కేంద్రాన్ని 18వ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ పార్టీ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సందెల లాజర్, మరుపట్ల సాయికుమార్, ఈసంపెల్లి ప్రభాకర్, గిరిగిరి పుష్ప, బొక్క భాస్కర్, ఐత సురేష్, మడిపల్లి జాషువా, డేవిడ్ రాజ్, అరవింద్, సుధాకర్, శ్రీధర్, విశాల్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

ఖిలా వరంగల్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో బల్దియా అధికారులు ఆధ్వర్యంలో ప్రజాపాలన కేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తు ఫారాలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో శామంతుల శ్రీనివాస్, విజయ రాంచందర్, పట్టూరి సుధాకర్, కిరణ్, రాజు, వెంకట్, సత్యం, మధు పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో..

కాజీపేట రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలపై కాజీపేట 47వ డివిజన్‌లోని బాపూజీనగర్‌లో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఐఎన్‌టీయూసీ గ్రేటర్ వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యమడాల హనుకాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు అజ్గర్, బొల్లె నవీన్‌కుమార్, కాదాసి సులోచన, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న సరళ

హన్మకొండ: మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడంతో బీఆర్ఎస్ నాయకులు ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి ఆ పథకాన్ని అడ్డుకోవడానికి యత్నిస్తున్నారని, ఈక్రమంలో మహిళలంతా ఏకమై వారికి తగిన బుద్ధి చెప్పాలని మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళాయాదవ్ పిలుపునిచ్చారు. హనుమకొండ గోకుల్‌నగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేసి ఆస్తులు అమ్ముకోవడానికి ప్రయత్నించిందని, కార్మికుల హక్కులను కాలరాసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందని వివరించారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు పూల, పోశాల జ్యోతి, నక్క రజిత, పోశాల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ లైబ్రరీ సందర్శన



కేయూ లైబ్రరీ వద్ద విద్యార్థినులు, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: క్షేత్ర సందర్శనలో భాగంగా హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు కాకతీయ యూనివర్సిటీలోని కేంద్ర గ్రంథాలయాన్ని గురువారం సందర్శించారు. లైబ్రరీలోని పలు సెక్షన్లలో రెఫరెన్స్ పుస్తకాలు, జర్నల్స్, రీసెర్చ్ జర్నల్స్, వివిధ కోర్సులకు సంబంధించిన పుస్తకాల గురించి లైబ్రరీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీతో ఉన్న ఏఓయూలో భాగంగా ప్రభుత్వ పింగిళి కళాశాల విద్యార్థినులు లైబ్రరీని వినియోగించుకోవచ్చని కేయూ లైబ్రరీ అసిస్టెంట్లు జవహర్ జాన్సన్, ప్రభాకర్ తెలిపారు. లైబ్రరీని సందర్శించిన వారిలో పింగిళి కళాశాల అధ్యాపకులు ఫాతిమా, కల్పన, కవిత, జగదీష్ పాల్గొన్నారు.

'సహృదయ'లో ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే నాగరాజు



పరీక్ష ప్యాడ్‌లను చూపుతున్న విద్యార్థులు

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని సహృదయ అనాథ ఆశ్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తన కుమారుడు కేఆర్.దిలీప్‌రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో వృద్ధుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల కోసం 150 పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లను ఆశ్రమ నిర్వాహకులు ఎండీ.యాకుబీ, చోటుకు ఎమ్మెల్యే అందజేశారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

మామునూరు: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కుమారుడు కేఆర్.దిలీప్ జన్మదినం సందర్భంగా మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను 44వ డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయిత రాజు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనిధి శర్మ, సింగారపు అచ్యుత్, పూర్ణచందర్, రమేష్, దిలీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల వితరణ



అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

మడికొండ: అయోధ్య రామమందిర అక్షింతలను మడికొండలోని పోలీసు సిబ్బందికి గురువారం వితరణ చేశారు. గ్రామంలోని శివకేశవాలయం నుంచి అక్షింతలను రామభక్తులు తీసుకొచ్చి ఇంటింటా పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీ, రొట్టెబండ, ఇందిరమ్మ కాలనీ, పలు కాలనీల్లో అక్షింతలను పంపిణీ చేశారు. తొలుత శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గడప శివ, పానగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, ముత్తోజు సురేష్, ఎలగొండ శివ, దొంతుల సూర్యప్రకాష్, గందే సురేష్, ధార ధనుంజయ్, అన్వేష్, మహిళలు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు ఉచిత వైద్యం



వైద్యులు లీనా, అభిషేక్‌సింగ్, చరణ్‌రాజు తదితరులు

హన్మకొండ అర్బన్: బాలసముద్రంలో గురువారం ప్రారంభించిన ఓసమ్ డూడుల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ క్లినిక్‌లో ఈనెల 10వ తేదీ వరకు దివ్యాంగ పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు అందించనున్నట్లు ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ లీనా తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 15ఏళ్ల వరకు మాటలు రానివారికి, హైపర్ యాక్టివ్, ఆటిజన్, చదువులో వెనుకబడటం, ఆక్యుపేషనల్, స్పీచ్, విజన్, బిహేవియర్ థెరఫీ చేయనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు లీనా, అభిషేక్‌సింగ్, చరణ్‌రాజు పాల్గొన్నారు.